గడీల పాలనకు ఘోరీ కడదాం...!

ప్రజా పాలకులకు పట్టం కడదాం...!!

# భారత కమ్యూనిస్టుపార్టీ

## తెలంగాణ స్టేట్ కౌన్సిల్

# ఎన్నికల ప్రణాళిక-2019

COMMUNIST PARTY OF INDIA
HYD.

# భారత కమ్యూనిస్టుపార్టీ
## తెలంగాణ స్టేట్ కౌన్సిల్
## ఎన్నికల ప్రణాళిక-2019

### ముందుమాట

**నీళ్ళు, నియామకాలు, నిధులు, ఆత్మగౌరవం ఆనాటి మాట...!**
**అణచివేత ఒకే కుటుంబ నియామకాలు నీటి పేరుతో నిధుల దోపిడి ఈనాటి మాట...!!**

దశాబ్దాల కల సాకారమైంది. అన్ని వర్గాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, తెలంగాణ జెఎసి ఏకోన్ముఖమై పోరాడిన ఫలితంగా 2014లో చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. సకల జనులు సంతోషించారు. కాని ప్రజల్లో ఆ ఆనందం ఎన్నో రోజులు నిలబడలేదు. తెలంగాణలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ ఆ అవకాశాన్ని ఆదిలోనే దుర్వినియోగం చేసింది. అధికార పగ్గాలు చేపడుతూనే ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ పార్టీ ఫిరాయింపులకు తెరలేపింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పార్టీల ఎంఎల్ఏలు, ప్రజా ప్రతినిధులను, క్యాడర్‌ను మభ్య పెట్టి, ప్రలోభాలకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ద్వారా కొత్త కుసంస్కృతికి తెరలేపారు. ప్రతిపక్షమే ఉండొద్దన్న దుర్మార్గపు పన్నాగం పన్నింది.

నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ నినాదాన్ని తమకు అన్వయించుకొన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో వేల కోట్ల రూపాయల నిధులను కొల్లగొట్టే పనికి పూనుకున్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలొచ్చి తమ బతుకులు బాగుపడతాయనుకున్న యువకులు, వారి తల్లిదండ్రుల ఆశలు అడియాసలుగానే మారాయి. ఖాళీగా ఉన్న సుమారు లక్షన్నర ఉద్యోగాల భర్తీ ఐదేళ్ళు కావొస్తున్నా పావు వంతు కూడాపూర్తి కాలేదు.

ఇక అన్నిటికి మించి ఎన్నికల వాగ్దానాలు మభ్యపెట్టేందుకే అన్నట్లుగా అధికారంలో ఉన్న పార్టీ వ్యవహరించింది. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడేనని, మాట నిలబెట్టుకోకపోతే తల నరుక్కుంటానన్న ఉద్యమ వాగ్దానానికి ఆదిలోనే వెన్నుపోటు పొడిచారు. డబుల్ బెడ్‌రూమ్, దళితులకు మూడెకరాల భూమి, మైనారిటీ, ఎస్‌టిలకు రిజర్వేషన్‌ల పెంపు వంటి ఎన్నికల హామీలను ఓడ దిగినంక బోడ మల్లన్న అన్నంత సులువుగా అటకెక్కించేశారు. తమకు మ్యానిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పుకున్న పార్టీ దానిని నూటికి నూరు శాతం అమలు చేశామని నగ్నంగా అబద్ధాలకు తెగబడింది. అన్నం ఉడికిందా అని తెలుసుకునేందుకు ఒక మెతుకు చేతితో పట్టుకుంటే తెలుస్తుంది. అలాగే "తెలంగాణ మేధావులు, సామాజిక ఉద్యమ కార్యకర్తలతో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రజా కమిటీలు, రాష్ట్రంలో వివిధ రంగాల ప్రముఖులు, నిపుణులతో రాష్ట్ర సలహా మండలి ఏర్పాటు చేస్తామని" ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన మొట్టమొదటి వాగ్దానానికే తూట్లు పొడవడం ద్వారా మేడిపండు మ్యానిఫెస్టో బండారం బైటపడింది. "డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టకపోతే ఓట్లు అడగం, మిషన్ భగీరథ పూర్తి చేయకపోతే ఓట్లు అడగం" అని కోటలు దాటిన మాటలు తెలంగాణ విన్నది. మరి ఇప్పుడు ఏ నోటితో ఓట్లు అడుగుతారో?

మీ మాటలు ఏమయ్యాయని అడగుతుండడంతోనే అసలు సమస్య మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా కేంద్రమైన సచివాలయానికి ముఖ్యమంత్రి ఏళ్ళ తరబడి రావడమే మానేశాడు. ముఖ్యమంత్రి ఎవరినీ కలవడు, మంత్రులను కలిసినా లాభం లేదు. ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు అవకాశమే లేకుండా పోయింది. ప్రశ్నించే గొంతునే నులిమేయాలన్న భయంకరమైన ఆలోచనకు పాలకులు పూనుకున్నారు . అందులో భాగంగానే ప్రజాస్వామ్యయుతంగా భావ ప్రకటన స్వేచ్ఛకు, నిరసనకు వేదికైన ధర్నా చౌక్‌నే ఎత్తేశారు. గతంలో నిజాం హయాంలో 'గస్తీ నిషాన్ తిర్పణ్' బాటలోనే ఈ అడుగులు పడుతున్నాయి. మళ్ళీ స్వాతంత్ర్య పూర్వ రాచరిక పోకడలు పొడసూపుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి. మరో వైపు ప్రమాదకరమైన మతం, కులం పేరుతో విభజన రాజకీయాలు నడుపుతూ, లౌకిక స్ఫూర్తికి భంగం కలిగిస్తూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో టిఆర్ఎస్ అంటకాగుతోంది. భాగస్వామ్య పక్షాలను మించి అవసరమైనప్పుడల్లా మద్దతునిస్తూ మోడీకి స్వామి భక్తి చాటుకుంటుంది. ప్రజలను కష్టాల్లో తోసిన నోట్ల రద్దు నిర్ణయానికి, జిఎస్‌టి చట్టానికి మద్దతు పలకడమే కాకుండా, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అందరికంటే ముందు బిజెపి అభ్యర్థులకు టిఆర్ఎస్ మద్దతిచ్చింది.

ప్రతి సార్వత్రిక ఎన్నిక ముఖ్యమైనదే. ఆ రాష్ట్ర భవిష్యత్తును కీలక మలుపు తిప్పేవే. కాని ఈ సారి ఎన్నికలు మాత్రం తెలంగాణకు క్లిష్టమైన మలుపు. తనకు అలవాటైన సహజసిద్ధ అబద్ధాలతో, గారడి మాటలతోమ మాయావి సర్వ శక్తులు, యుక్తులు, ఆర్థిక వనరులను గుప్పించి మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైంది. ఏ మాత్రం ఏమరపాటుతో వ్యవహరించిన భవిష్యత్తు అంధకారమే. ప్రజాస్వామ్యం అనే మాటే నిషేధిత పదమవుతుంది. ప్రశ్నించేందుకు గొంతులే మృగ్యమవుతాయి. బంగారు తెలంగాణేమో గాని బానిస తెలంగాణగా మార్చడం తథ్యం. నాటి నిజాం నిరంకుశ రాచరిక పాలనను అంతమొందించి, తెలంగాణ ప్రతిమలుపులో చారిత్రక పాత్ర పోషించిన సిపిఐ ఈ సారి కూడా ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం సబ్బండ వర్గాలు ఒక్కటైన రీతిలో దుర్మార్గపు పరిపాలనను కాలరాసేందుకు తెలంగాణ సమాజం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది.

తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన సిపిఐ గత నాలుగేళ్ళలో కూడా నిరంకుశ పాలనను ఎండగట్టేందుకు తన వంతు కృషి చేసింది. ధర్నా చౌక్ పునరుద్ధరణ కమిటీకి నేతృత్వం వహించింది. ఉద్యమ కాలం నాటి ఆకాంక్షలను అమలు చేయాలని, 'సామాజిక తెలంగాణ- సమగ్రాభివృద్ధి' కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను చుడుతూ 'పోరు బాట' నిర్వహించింది. ఈ క్రమంలో నిత్యం ప్రజలలో, ప్రజలతో ఉన్న సిపిఐ... తెలంగాణ ఉద్యమ అనుభవాలు, ఆశయాలను, తరువాతి కాలంలో తన దృష్టికి వచ్చిన అంశాలను బాధ్యతతో క్రోడీకరించి రూపొందించిన ఈ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల ముందు ఉంచుతున్నాం.

జై తెలంగాణ.

సామాజిక తెలంగాణ నిర్మిద్దాం.

జోహార్ అమరవీరులకు.

భారత కమ్యూనిస్టుపార్టీ
తెలంగాణ స్టేట్ కౌన్సిల్

ప్రజాస్వామ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు

తెలంగాణ ఉద్యమమే నిరంకుశత్వానికి, నాయకత్వానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా మొదలైంది. ఆనాటి నిజాం వ్యతిరేక ఉద్యమం, ఉమ్మడి రాష్ట్రంలో 1969, మలి దశ ఉద్యమంలో మా నీరు, మానేల, మా ఉద్యోగాలు, మా స్వేచ్ఛ నినాదాలు ఊపిరిగా ఉద్యమాలు నడిచాయి. దానికి భిన్నంగా మరలా పాత నిరంకుశ రాచరిక సంస్కృతి అమలు చేసి తెలంగాణలో స్వేచ్ఛను క్రమంగా రూపుమాపుతున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, తదితర సంఘాలు నిరసన. తెలిపితే లాఠీలు, తూటాలు, జైళ్ళు, బేడీలు. ఈ స్థితి నుండి విముక్తి కల్పించి రాజ్యాంగం ప్రజలకు కల్పించిన నిరసన హక్కును కాపాడుతూ,భద్రత కల్పించడం జరుగుతుంది.

**ప్రజాస్వామ్యాన్ని కాపాడుటకు తీసుకునే చర్యలు**

- టిఆర్ఎస్ హయంలో అణిచివేయబడిన ప్రజాస్వామిక హక్కులను తక్షణమే పునరుద్ధరించుట.
- ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్ పునరుద్ధరణ.విస్తరణ. కనీస వసతుల కల్పన.
- ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా వుంటూ, ఎన్నికల ప్రణాళిక అమలుకు, సలహా, సూచనలు, తెలంగాణ స్టేట్ కన్సల్టేటివ్, అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి చట్టబద్దత కల్పించుట.

**తెలంగాణ పోరాట చరిత్ర- అమరుల కుటుంబాల సంక్షేమం**

- తెలంగాణ రెండు రకాల మహత్తర పోరాటలను చవి చూసింది స్వాతంత్ర్యానికి పూర్వ నిజాం రాచరిక, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంగా ప్రపంచానికి తొలిసారిగా తెలంగాణ అనే పదం పరిచయమైంది. దీని ద్వారా నిజాం, భూస్వామ్య, వెట్టి చాకిరి వ్యవస్థకు విముక్తి లభించింది. అలాగే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. ఆ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1969లో, తరువాత జరిగిన మలి దశ ఉద్యమం ద్వారా తెలంగాణ మరోమారు వినుతికెక్కింది. ఈ పోరాటంలో కూడా వందలాది మంది యువత అమరులయ్యారు. రెండు కూడా చరిత్రలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

**తెలంగాణ చరిత్ర పరిరక్షణకు తీసుకునే చర్యలు**

- పాఠ్యాంశాల్లో నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నేటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం రెండిటి చరిత్రకు చోటు కల్పించుట.
- తెలంగాణ చారిత్రిక వీరవనితల చరిత్ర పాఠ్యాంశాలుగా చేర్చడం.
- జిల్లా స్థాయిలో విద్యార్థులకు పాఠ్యాంశాలుగా స్థానికంగా పేరొందిన నాటి స్వాతంత్రసమరయోధులు, ఉద్యమ ఘట్టాలు, నేటి పోరాటలకు సంబంధించి పాఠాలు.
- హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజు "సెప్టెంబర్ 17"న కర్నాటక, మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఉత్సవాలు.
- ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్మారక కేంద్రాలు, హైదరాబాద్‌లో స్మారక చిహ్నం, తెలంగాణ సాయుధ సమరానికి నేతృత్వం వహించిన ప్రముఖ కమ్యూనిస్టు యోధులు, సమరయోధుల

విగ్రహాల ఏర్పాటు

- హైదరాబాద్‌లోని ముఖ్య కూడలిలో తెలంగాణ ఉద్యమ ప్రముఖులు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు
- అమరవీరుల కుటుంబాలందరికీ రూ. 25 లక్షల ఆర్థిక సహాయం. హైదరాబాద్‌లో 200 గజాల ఇంటి స్థలం కేటాయింపు. ఇంట్లో ఒకరికి ఉద్యోగం. అమరుల తల్లిదండ్రులకు లేదా ఉద్యోగం చేసే స్థితిలో లేని కుటుంబంలో ఒకరికి రూ. 25 వేల పెన్షన్.
- ప్రభుత్వం సహాయం అందని అమరవీరుల కుటుంబాలను గుర్తించి ప్యాకేజీ అమలు. 1969 ఉద్యమంలో అమరులకు కూడా వర్తింపు.
- 1969 ఉద్యమంలోని అర్హులైన ఉద్యమకారులకు పెన్షన్, వైద్యం, బస్‌పాస్ సదుపాయం.
- తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేత.

**వ్యవసాయ రంగం, రైతు సంక్షేమం.**

- స్వామినాథన్ సిఫారసు ప్రకారం పంట వ్యయంకు అదనంగా 50 శాతం కలిపి, గిట్టుబాటు ధరలు కల్పించుట.
- వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్, సాధారణ బడ్జెట్‌లో 20% నిధులను వ్యవసాయానికి కేటాయిస్తాం.
- బీడు భూములను లెక్క తీసి వాటిని సాగుభూములుగా మార్చడం. ఈ భూముల్లో సగానికి పైగా ఆహారపంటలు పండించడానికి ప్రోత్సాహం.
- ప్రకృతి వైపరిత్యాలలో నష్టపోయిన రైతులకు బీమ పరిహారం అందని సందర్భంలో నష్టపరిహారం ఇవ్వడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు.
- రైతు ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలకు 194 జీవోను అమలు చేసి రూ. 6 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడం
- ఆత్మహత్యలను అరికట్టడానికి ప్రతి జిల్లా కేంద్రంలో కౌన్సిల్ సెంటర్స్ ఏర్పాటు.
- ప్రకృతి వైపరిత్యాల సహాయానికి రూ. 2 వేల కోట్లతో ప్రకృతి వైపరిత్యాల నిధి ఏర్పాటు.
- రాష్ట్రంలో సహకార రంగంను బలోపేతం చేసి సకాలంలో రైతులకి అందుబాటులోకి ఎరువులు, కల్తీలేని విత్తనాలు, పురుగు మందులు.
- పంట కొనుగోలు దళారీ వ్యవస్థను రూపుమాపి పారదర్శక విధానాన్ని ఏర్పాటు చేయుట.
- పంటకు కనీస మద్దతు ధర ఖచ్చితంగా లభించేలా, క్రమంగా పెంచుతూ రూ. 10 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి (మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్)
- సకాలంలో రుణం చెల్లించిన రైతులందరికీ సున్నా శాతం వడ్డీ రాయితీ లభించేలా రాష్ట్ర వాటాను విధిగా చెల్లించడంతో పాటు, చిన్న , సన్నకారు,కౌలు రైతులకు కూడా వర్తింపు.
- 60 సంవత్సరాలు నిండిన రైతులందరికి నెలకు రూ. 3 వేల పెన్షన్.
- సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహకం.
- కల్తీ ఎరువులు, విత్తనాల వ్యాపారస్థులను కఠినంగా శిక్ష.
- సమగ్ర విత్తన చట్టం రూపొందించుట.

- మార్కెట్ కమిటీలకు ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణ.
- పంటల బీమా నష్టపోయిన ప్రతి పంటకు గ్రామానికి యూనిగా తీసుకొని ఇచ్చేలా చర్యలు.
- ప్రతి వెయ్యి ఎకరాలకు ఒక వ్యవసాయాధికారి నియామకం.
- పోడుసాగదార్లు, దేవాదాయ భూముల సాగుదార్లకు రైతు బంధు పథకం, రైతు బీమా పథకం అమలు.
- రైతు బీమా పథకాన్ని మెరుగుపరచి, అమలు చేయడం.
- కర్నాటక, కేరళ తరహాలో పంట వేసేందుకు ముందే కొనుగోలు ధర ఖరారు. ఎం.ఎస్.పి. కంటే తక్కువ ధర పలికితే కేంద్ర ప్రభుత్వం కోసం ఎదురుచూడకుండా రాష్ట్ర ప్రభుత్వమే బోనస్ ప్రకటించి మొత్తం పంటను కొనుగోలు చేయడం.
- ప్రకృతి వైపరిత్యాలు, దుర్భిక్ష,వర్షాభావ పరిస్థితుల్లో పంటలు వేయలేని పరిస్థితులలో కూడా ప్రతి ఎకరాకు కరువు సహాయం.

**భూచట్టాల సమగ్ర మార్పు:**

- ప్రస్తుతం వున్న భూచట్టాలన్ని నిజాం కాలం నాటివి వాటిని సమూలంగా మార్పు చేస్తూ కొత్త భూ చట్టాలను తీసుకొని రావడం.
- అటవీహక్కుల చట్టంలో గిరిజనులతోపాటు, ఆ ప్రాంతంలో పేదల ఆధీనంలో భూములకు హక్కులు.
- భూసంస్కరణ చట్టాన్ని, కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయుట.
- దేవాదాయ, వక్ఫ్‌భూములు, కౌలుదారుల హక్కు చట్టాలను పునర్‌సమీక్షించుట.
- రెవెన్యూ, అటవీశాఖల మధ్య భూ హద్దుల వివాదాలను ఆరు నెలలలో పరిష్కారం.
- సమగ్ర భూసర్వే (సర్వే నెంబర్ల వారిగా) నిర్వహించుట.
- మహిళా రైతులను గుర్తించడం. 2004 భూ వారసత్వ హక్కు చట్ట అమలు.
- పట్టాదారుపాస్‌పుస్తకం చట్టానికి 2017లో తీసుక వచ్చిన సవరణ చట్టాన్ని ఉపసంహరించుట.
- సాగుదార్లందరికి నమోదు, పాసుపుస్తకాల జారీ.
- 2004 సంవత్సరంలో వైఎస్ఆర్ ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో సేకరించిన భూములలో నిరుపయోగంగా భూములను తిరిగి ఆయా యాజమన్యానికి న్యాయబద్ధంగా ఇప్పించుట.

**రైతులకు రుణమాఫీ:**

- రూ.2 లక్షల వరకు ఒకే విడతలో వ్యవసాయ రుణమాఫి.
- రైతులకు ప్రైవేట్ అప్పుల నుండి ఉపశమనానికి కేరళ తరహాలో రైతులకు అనుకూలంగా రుణ ఉపశమన చట్టంలో మార్పులు.
- రుణం, వ్యవసాయ సమస్యల పరిష్కారానికి నియోజకవర్గానికొక కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు.

**కౌలు రైతుల సంక్షేమం**

- 2011 భూ అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేసి
- కౌలు రైతులందరికి గుర్తింపు కార్డుల జారీ
- కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, పంట బీమా సౌకర్యాలు.

- రైతులకు కల్పించే సదుపాయాలు, పథకాలన్ని కౌలు రైతులకు కూడా వర్తింపు.
- కౌలు రైతులందరికి రూ.4000 పెట్టుబడి పథకం అమలు.

**వ్యవసాయ కార్మికుల సంక్షేమం**

- దళిత, గిరిజనులు, భూమి లేని నిరుపేదలకు కోనేరు రంగారావు సిఫార్సులకు అనుగుణంగా సాగుభూమి పంపిణి. అప్పటి వరకు నెలకు రూ.5 వేల పెన్షన్.
- ప్రతి రెండు సంవత్సరాలకొకసారి వ్యవసాయకార్మికుల కనీస వేతనాల సమీక్ష.
- ప్రత్యేక ఆరోగ్య శిబిరాల ఏర్పాటు. కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉచిత వైద్య సదుపాయం.
- ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంపు.
- దినసరి వేతనం రూ.400 వరకు పెంపు.
- వ్యవసాయ కార్మికులు ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్., బీమా సౌకర్యాలతో సమగ్ర చట్టం.

**నీటి పారుదల సాగునీటి ప్రాజెక్టులు:**

- కృష్ణా, గోదావరి జలాలను పరిపూర్ణ వినియోగానికి సమగ్ర జలవిధానాన్ని రూపొందించుట.
- ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం.
- రీడిజైనింగ్ చేసిన ప్రాజెక్టుల సమీక్ష. తక్కువ ఖర్చుతో పూర్తి చేసేలా డిజైన్
- ఫ్లోరైడ్ ప్రాంతాలకు త్రాగునీరందించేందుకు ప్రథమ ప్రాధాన్యం.
- ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం.
- సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 భూసేకరణ, పునరావాస చట్టం అమలు.
- స్థానిక నీటి వనరులను సద్వినియోగం చేసేలా డిజైన్ చేసి చిన్న ప్రాజెక్టుల నిర్మాణం.

**విద్యారంగం:**

- కార్పోరేట్ విద్యాసంస్థల నియంత్రణకు కఠిన చర్యలు.
- ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ.
- ఫీజు రీయంబర్స్‌మెంట్ కొనసాగిస్తూ జనాభాకు అనుగుణంగా క్రమంగా ప్రభుత్వ విద్యాసంస్థల పెంపు.
- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఎల్.కె.జి., యు.కె.జి. ప్రవేశపెట్టడం. అన్ని తరగతులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన.
- సిబిఎస్ఇ స్థాయిలో సెలబస్ మార్పు.
- అన్ని స్థాయిలో తెలుగును తప్పని సరిగా బోధించడం
- ప్రతీ జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు.
- మండలానికొక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, పిజి సెంటర్‌లు ఏర్పాటు.
- ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ పారామెడికల్, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల చొప్పున ఏర్పాటు.
- ప్రతి మండలానికి మూడు ప్రభుత్వ గురుకుల పాఠశాలల ఏర్పాటు. అందులో ఒకటి బాలికలకు ప్రత్యేకం.
- ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలో త్రాగునీటి సౌకర్యం, తగిన సంఖ్యలో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు.
- విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు.

- విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులతో ప్రాధాన్యత.
- ప్రతీ పాఠశాలలో సబ్జెక్టులు, విద్యార్థుల కనీస సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం.
- పిఇటి, డ్రాయింగ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల నియామకం.
- విశ్వవిద్యాలయాల బలోపేతానికి రెట్టింపు నిధుల కేటాయింపు. టీచింగ్, నాన్‌టీచింగ్ ఖాళీల తక్షణ భర్తీ.
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ టీచర్ల రెగ్యులరైజేషన్
- ప్రాథమిక స్థాయి నుండి క్రీడలకు ప్రాధాన్యం, శిక్షణకు తగిన నిధులు. ప్రత్యేక క్రీడా విధానం రూపకల్పన.
- ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా లాప్ టాప్‌లు
- ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు యం.యల్.సి. ఎన్నికలలో ఓటుహక్కు కల్పించుట.
- మధ్యాహ్నభోజన పథకం జూనియర్ కాలేజీల వరకు వర్తింపచేసి ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు.

**వైద్యం- ఆరోగ్యరంగం**

- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి
- అన్ని విభాగాల డాక్టర్లు, స్పెషలిస్టులు, వైద్య సిబ్బంది నియామకం.
- ప్రతి జిల్లాకు ఒక కార్పోరేట్ స్థాయిలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు.
- ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర వ్యాపితంగా జనాభాకు అనుకూలంగా ప్రభుత్వ ఆసుపత్రులు పెంపు.
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు కార్పోరేట్‌స్థాయిలలో అభివృద్ధి.
- 104-108 సేవలను పటిష్టంగా అమలు చేయడం.

**మహిళ-శిశు సంక్షేమం**

- మహిళలకు చట్టసభలలో మూడోవంతు రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై వత్తిడి.
- బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించుట.
- స్వయం సహాయక గ్రూపుల బలోపేతం. వడ్డీ లేని రుణాల మంజూరు.
- ప్రతి నగరం, పట్టణం, మండల కేంద్రాలలో తగిన సంఖ్యలో మహిళలకు పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు.
- మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు కఠిన చర్యలు.
- ప్రతి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలలో గైనకాలజిస్టును నియామకం.
- కేంద్ర ప్రభుత్వంలో మహిళా ఉద్యోగులకు అమలు అవుతున్న రెండు సంవత్సరాలు వేతనంతో కూడిన పిల్లల

సంరక్షణ సెలవును రాష్ట్రంలో కూడా వర్తింపు.

- అన్నివర్గాల విద్యార్థినులకు ఉన్నత చదువుల్లో ప్రభుత్వమే ఫీజు చెల్లింపు.
- మహిళల పేరు మీదనే ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్ళు, ప్రభుత్వ పథకాలు.

**ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమం**

- ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు అవసరమైన న్యాయ, శారీరక, మానసిక, వైద్యసహాయం అందించుట.
- ట్రాన్స్‌జెండర్ల స్వయం ఉపాధి కోసం వడ్డీ, పూచికత్తు లేని సబ్సిడీతో రుణ సహాయం.
- ట్రాన్స్‌జెండర్లు కానివారు చేస్తున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టుట.

**యువత సంక్షేమం- ఉద్యోగాల భర్తీ-ఉద్యోగ అవకాశాల కల్పన.**

- ఆరు నెలలలో ప్రభుత్వం, ప్రభుత్వ రంగంలో ఖాళీగానున్న సుమారు లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్, ఏడాదిలోగా భర్తీ.
- నిరుద్యోగులకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి.
- ఉద్యోగాల ఇంటర్వ్యూలకు వెళ్ళె అభ్యర్థులకు ఉచిత బస్‌పాస్.
- ప్రతి మండల కేంద్రంలో స్పోకన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాస కేంద్రాలు.
- ప్రతి మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, తదితర పోటీ పరీక్షలకు శిక్షణా కేంద్రం, శిక్షణార్థులకు హాస్టల్ వసతి లేదా స్టైఫండ్.
- ప్రతీయేట గ్రామాలలో కొత్త మంది యువకులను గుర్తించి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించేలా మండలానికి ఒక్క జాబ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు.
- యు.పి.ఎస్.సి. తరహాలో నిర్థిష్ట అవధిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా ఉద్యోగాల క్యాలెండర్.
- స్వయం ఉపాధి నిమిత్తం యువజన బృందాలకు రూ.10 లక్షలకు వడ్డీ లేని రుణాలు.
- సమగ్ర యువజన విధానం రూపకల్పన
- ప్రతి జిల్లాలో బిపివోలు, ఐటి ఆధారిత సంస్థల ఏర్పాటుకు కృషి.
- అవసరమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి మూడు నెలలలో స్పెషల్ డి.ఎస్.సి.
- పెండింగ్‌లోనున్న 1998-2008 ఇతర డిఎస్సీలో అర్హత సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయ నియామకం కోసం ఎదురుచూస్తున్న వారి సమస్యకు సత్వర పరిష్కారం.

**వృద్ధుల సంక్షేమం**

- పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నప్పటికి అర్హులైన వృద్ధులందరికి వృద్ధాప్య పెన్షన్ వర్తింపు.
- అర్హులైన వృద్ధ దంపతులిద్దరికీ పెన్షన్.
- ఇప్పుడున్న వృద్ధాప్య పెన్షన్‌ను రెండింతలు చేయూట.
- ప్రతి మండల కేంద్రంలో సకల సౌకర్యాలతో వృద్ధాశ్రమం ఏర్పాటు.
- తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై కఠిన చర్యలు.
- నిరుపేద వృద్ధులకు ఉచిత వైద్య సహాయం.
- టిఎస్ఆర్‌టిసి, మెట్రోరైలల్లో 50% సబ్సిడీతో రవాణా సదుపాయం.

**కార్మికవర్గం**

- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ స్థానంలో పాత పెన్షన్ స్కీంను పునరుద్దరణ.
- టిఎస్ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం.
- టిఎస్ఆర్‌టిసి జీవో-14ను అమలు చేయుట
- అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయుట.
- కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బోర్డు రికమండేషన్స్ అమలు చేయుట. కనీస వేతనం రూ.18వేలు అమలు చేయుట.

- హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయుట.
- ఆటో, ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయుట.
- అసంఘటితరంగ కార్మికులకు పి.ఎఫ్, ఇయస్ఐ, గ్రాట్యుటీ, బోనస్ చట్టాలను అమలు చేయుట.
- ప్రభుత్వ సంస్థలలో పనిచేయు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హమాలీ తదితర కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించుట.
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ఈ విధానంలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయుట.
- స్కీం వర్కర్లను వర్కర్స్‌గా గుర్తించి వారి కనీస వేతనాలు అమలు చేయుట.
- స్థానిక సంస్థలలో పనిచేయు గ్రామ పంచాయితీ, మున్సిపాల్టీలు, కార్పోరేషన్‌లలో కార్మికులకు కనీస వేతనాల అమలు.
- కేంద్ర, రాష్ట్ర సంస్థలలో తాత్కాలిక పనిచేయు వారికి కనీస వేతనాలు అమలు చేయుట.
- సింగరేణి, ఆర్టీసీ తదితర సంస్థలలో పనిచేయు కార్మికులను పర్మినెంట్ చేయుట.
- సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ సమాన పనికి సమాన వేతనం చెల్లించుట.
- రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 10వ వేతన సవరణ అమలు.

**పారిశ్రామిక విధానం :**

- ప్రతి జిల్లాలో స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమ స్థాపన.
- ప్రతి జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, తదితర ఉత్పత్తులకు సమీకృత కుటీర పరిశ్రమలను అనుసంధానం చేస్తూ ఉపాధి కల్పన కేంద్రం ఏర్పాటు.
- సింగరేణిలో కొత్త బొగ్గు బావులు మరియు కోల్ కారిడార్ ఏర్పాటు.
- డ్రైపోర్టుల ఏర్పాటు.
- ప్రతి జిల్లాకు ఒక ప్రధానమైన పరిశ్రమ ఏర్పాటు.
- తెలంగాణకు తలమానికంగా వున్న ఖాయిలా పడ్డ వివిధ పరిశ్రమల పునరుద్దరణ.
- సిసిఐ ఆదిలాబాద్, సిరిపూర్ కాగజ్‌నగర్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ, ఐడిపిఎల్ వంటివి తిరిగి తెరిపించేందుకు సత్వర చర్యలు.
- బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ఖాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకై కేంద్రంపై వత్తిడి. లేదా రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేసేలా చర్యలు.

**ఎస్.సి., ఎస్.టి.సంక్షేమం**

- విద్య, ఉద్యోగాలు, ప్రమోషన్స్‌లో పది శాతం రిజర్వేషన్.
- ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు
- ఎస్.సి., ఎస్.టి. విదేశీ విద్యార్థులకు రూ.50 లక్షల ఆర్థిక సహాయం.
- ఎస్.సి., ఎస్.టి.లకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో కేటాయించిన నిధులు. అదే ఆర్థిక సంవత్సరంలో ఖర్చు.
- ప్రతి మూడు నెలలకొకసారి ఈ నిధుల ఖర్చుపై సమీక్ష, ఖర్చుచేయకపోవడానికి కారుకులైన వారిపై కఠిన చర్యలు, జైలు శిక్ష.

- ఎస్.సి. వర్గీకరణకు అఖిల పక్షాలతో కలిసి కేంద్రంపై వత్తిడి.
- పంచాయతీలుగా మారిన గిరిజన తండాల సాధికారితకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు.
- భీం అంబేద్కర్ యూనివర్శిటీ ఏర్పాటు చేయుట.
- గిరిజనులలో 50 సంవత్సరాలకే వృద్దులుగా మారిన వారి కోసం ప్రత్యేక పెన్షన్ పథకం.

**బి.సి.ల సంక్షేమం**

- జనాభా ప్రాతిపదికన బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు.
- బిసిలలో అత్యంత వెనుకబడిన సంచార జాతులు యంబిసిలుగా గుర్తించి. వారి అభ్యున్నతికి ప్రత్యేక నిధులు.
- బి.సి. కార్పోరేషన్, వృత్తుల ఫెడరేషన్లకు తగిన నిధుల కేటాయింపు, ఖచ్చితం ఖర్చు అయ్యేలా చర్యలు.
- బి.సి.లకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్‌కు కృషి
- అంతరించిపోతున్న పంచవృత్తిదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి.
- చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించి, నెలకు రూ. 15,000/-ల ఆదాయాన్ని ప్రతి కుటుంబానికి కల్పించుట.
- నూలు రంగులు, రసాయనాలు, ముడి సరుకులను, సిల్క్‌ను 50% సబ్సీడీపై అందించాలి. చేనేత వస్త్రాలను ప్రభుత్వ టెస్కో ద్వారా కొనుగోలు చేయుట.
- వర్కుషెడ్‌తోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం.
- చేనేత కార్మికులకు ఎలాంటి నిబంధనలు లేకుండా రూ.3000 పెన్షన్
- జి.ఎస్.టి. పరిధి నుండి చేనేత ఉత్పత్తులు తొలగింపునకు కృషి.
- చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య పథకం.
- చేనేత సహకార సంఘాలు మరియు చేనేత కార్మికుల రుణాలు పూర్తి మాఫీకి చర్యలు.
- స్వర్ణకారులకు ఉపాధి అవకాశాల కల్పన. అభివృద్ధి బోర్డు, ఆర్థిక కార్పోరేషన్ ఏర్పాటు.
- వడ్డెర కో-ఆపరేటీవ్ సొసైటీలకు క్వారీల లైసెన్స్.
- దేవాలయాలలో తలనీలలపై వచ్చే ఆదాయం క్షౌరవృత్తిదారులకు కేటాయింపు.
- రజకులకు ఆధునిక దోబి ఘాట్ల నిర్మాణం, వాషింగ్‌మిషన్, ప్రభుత్వ కార్యాలయాలలోని వస్త్రాలను శుభ్రం చేసే కాంట్రాక్టు.

**ఎకనామికలీ బ్యాక్‌వర్డ్ సంక్షేమం**

- రిజర్వేషన్లు వర్తించని ఇతర కులాలలో వున్న పేదల అభ్యున్నతికి ఎకనామికలీ, బ్యాక్‌వర్డ్ కార్పోరేషన్ (ఇబిసి) ఏర్పాటు.
- ఇబిసిల స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు.
- ఇబిసిలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల సంక్షేమానికి, విద్యార్థులకు వర్తించే పథకాలన్ని వర్తింపు.

**మైనారిటీల సంక్షేమం.**

- సచార్ కమిటీ సిఫార్సుల అమలు.
- ఉర్దూ ద్వితీయ అధికార భాషగా ఖచ్చితంగా అమలు.

- విద్యాసంస్థలు, ప్రభుత్వశాఖలలో ఉర్దూ పోస్టుల ఖాళీల భర్తీ.
- వక్ఫ్ స్థలాలను పరిరక్షణ. కబ్జాలో వున్న భూములను స్వాధీనం.
- క్రిష్టియన్ మైనారిటీ కమీషన్‌కు రూ.500 కోట్ల నిధులు
- మాదరి కురువ/మాదసి కురువ జీవో నెంబర్ 558/జివో యంయస్-5/జీవోయంస్-2ల ప్రకారం ఎస్సీలుగా గుర్తింపు అమలు.
- దళిత క్రిష్టియన్లకు ఎస్.సి.లకు లభించే పథకాలు, సదుపాయాల వర్తింపు.

**దివ్యాంగుల సంక్షేమం**

- బడ్జెట్‌లో ఎక్కువ నిధుల కేటాయింపు.
- ప్రస్తుతం వున్న పెన్షన్‌ను రెండింతలు చేయడం.
- మెరుగైన విద్యా, వైద్య సదుపాయం కల్పించటం.
- స్వయం ఉపాధి కోసం 60 శాతం సబ్సిడీతో వడ్డీ, పూచికత్తు లేని రుణ సదుపాయం.
- మూడు చక్రాల స్కూటర్లు ఉచితంగా పంపిణీ.
- కృత్రిమ అదునాతన అవయావాలు ఉచితం అమరిక.
- మెట్రోలో ఉచిత ప్రయాణం.

**బలహీనవర్గాలకు ఇండ్ల స్థలాలు, అర్హులైన వారికి ఇండ్లు- ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ**

- అర్హులందరికీ సొంతంగా గృహనిర్మాణానికి పట్టణ మరియు గ్రామం తేడాలేకుండా రూ. 8 లక్షలు మంజూరు.
- స్థలం లేని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం గేదెలు, కోళ్ళ పెంపకం వంటి పశుపోషణకు వెసులు బాటుఉండేలా కనీసం 150 గజాలతో స్థలం కేటాయింపు.
- స్థలం అందుబాటులో లేని నగరాలలో మాత్రం వ్యవసాయేతర రంగంలో పని చేసే పేదలకు బహుళ అంతస్థులు నిర్మించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు.
- సత్వరమే ఇందిరమ్మ ఇండ్ల బకాయిల చెల్లింపు.
- జీవో 58,59 ప్రకారం పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు.

**గీతవృత్తి-గీత కార్మికుల సంక్షేమం.**

- గీతవృత్తి, ఉపాధి గ్యారంటీ, సంక్షేమంతో కూడిన చట్టం రూపకల్పన.
- గీత పనివారల సహకార ఆర్థిక కార్పోరేషన్‌కు రూ. 1000 కోట్లు.
- 560 జిఓ అమలు చేసి ప్రభుత్వ భూమిలేని చోట ప్రభుత్వం భూమిని కొని 10 ఎకరాలు సొసైటీలకు కేటాయింపు. కార్పోరేషన్ ఏరియాలలో 1000 ఎకరాల తాటివనం పెంపకం.
- శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వృత్తిని ఆధునీకరించి పరిశ్రమగా అభివృద్ధి చేయుట.
- వృత్తి ఆధునీకరణ, ఉపాధి అవకాశాలపై అధ్యాయన కమిటీ ఏర్పాటు.

**సాంస్కృతికరంగం, కళాకారులు, రచయితల సంక్షేమం**

- తెలంగాణ యాస, భాష పరిరక్షణ.
- తెలంగాణ జనపద కళలు, సాంప్రదాయ కళలను గుర్తించి ప్రోత్సహించుట.
- తెలంగాణ ఉద్యమంలో పాల్గొన కళాకారులకు చేయూత.

- వృద్ధకళాకారులు, రచయితలకు పెన్షన్.
- యువ రచయితలకు ప్రోత్సాహం.
- సామాజికంగా చైతన్యాన్నికి తోడ్పడే పుస్తక ప్రచురణలకు సబ్సిడి.

**పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, జర్నలిస్టుల సంక్షేమం.**

- పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాను యాడ్స్ (అడ్వటైజ్‌మెంట్) పేరుతో ప్రభుత్వం నియంత్రించే పద్ధతులకు స్వస్తి.
- మహిళా జర్నలిస్టులకు ప్రోత్సాహం కల్పిస్తూ, ప్రత్యేక రక్షణ.
- అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు లేదా ఇళ్ళు, పిల్లలకు విద్యకు మెరుగైన విధానం.
- గత నాలుగేండ్లలో వృత్తి వత్తిడిలు, ఆర్థిక సమస్యలతో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు సహాయం.
- రిటైర్డు అయిన అర్హులైన జర్నలిస్టులకు పెన్షన్.
- భావప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు. జర్నలిస్టులకు రక్షణ
- చిన్న, మద్యతరహా పత్రికలకు చేయూత.
- ఉచిత బస్‌పాస్, మెట్రోపాసులు, సమగ్రమైన ఆరోగ్య పథకం, హెల్త్‌కార్డులు మల్టిస్పెషాలిటీ హాస్పటల్స్‌లో వర్తించేవిధంగా ఇచ్చుట.

**అనాథల సంక్షేమం.**

- యాచకవృత్తిలో ఉన్న వారికి, ఫుట్‌పాత్‌లపై జీవించే వారికి షెల్టర్ హోమ్‌ల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన
- అనాధలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు

**కుల- మతాంతర వివాహాల జంటల రక్షణకు ప్రత్యేక చట్టం- ప్రోత్సాహాలు.**

- కుల, మతాంతర వివాహాల జంటల రక్షణకు ప్రత్యేక ఫాస్టుట్రాక్ కోర్టు.
- కుల, మతాంతర వివాహాలు చేసుకునే జంటలకు ఇప్పుడిచే ప్రోత్సహాన్ని రెండింతలు చేయుట.
- కుల, మతాంతర వివాహాలు చేసుకునే జంటలకు రక్షణ కల్పించుట.
- వీరిలో ఒక్కరికి ఉద్యోగ అవకాశం లేదా స్వయం ఉపాధి కోసం వడ్డీ, పూచికత్తు లేని రుణాలు.

**న్యాయవాదుల సంక్షేమం**

- న్యాయవాదుల కోసం రూ.500 కోట్లతో కర్పస్‌ఫండ్ ఏర్పాటు.
- బార్ కౌన్సిల్ పటిష్టం చేసి అవసరమైన నిధులు కేటాయింపు.

**టి.వి., చలనచిత్ర పరిశ్రమ సంక్షేమం.**

- ఫిల్మ్‌చాంబర్‌ను ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయుట
- తెలంగాణలో సినీ పరిశ్రమను విస్తరింపచేయడానికి చర్యలు, తెలంగాణ ఫిల్మ్‌నగర్ ఏర్పాటు
- తెలంగాణ ఫిల్మ్ ఇన్సిస్ట్యూట్ ఏర్పాటు.
- తెలంగాణ సినిమా అవార్డులు (నంది అవార్డులు) అందచేయుట.
- సినీపరిశ్రమలో ఉన్నవారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవటం.
- క్యాస్టింగ్‌కౌచును అరికట్టడం.

ప్రవాస తెలంగాణవాసుల సంక్షేమం.

- ప్రవాస తెలంగాణ వాసుల కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
- అన్ని జిల్లా కేంద్రాలలో ప్రవాస తెలంగాణవాసులకు విదేశాలకు వెళ్ళేవారి సహాయం, సలహాలు, సూచనల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు.
- ప్రైవేట్ రిక్రూటింగ్, శిక్షణ ఏజెన్సీలను రద్దు చేసి, ప్రభుత్వ సంస్థ ద్వారనే శిక్షణ, రిక్రూట్‌మెంట్.
- హెల్త్ ఇన్సురెన్స్, ప్రమాదబీమా కల్పించుట.
- విదేశాలలో పనిచేసే మహిళల, వెళ్ళే మహిళల కోసం ప్రత్యేక కేంద్రం.
- విదేశి వలసలపై ప్రత్యేక అధ్యయనం.
- హైదరాబాద్‌లో సౌదీ కాన్సిలేట్ ఏర్పాటుకు కృషి.

స్థానిక సంస్థలు

- రాజ్యాంగంలోని 73,74 అధికరణ ప్రకారం పంచాయతీలు, మున్సిపాలిటీలకు నిధులు, విధులు, బదలాయిపు.
- జిల్లా కేంద్రాలను నగరాల స్థాయిలో, మండల కేంద్రాలను మినీ పట్టణాల స్థాయిలో కనీస వసతులు, ఉపాధి అవకాశాల కల్పన.
- గ్రామాలలో ఇంటి పన్నుల వసూలు క్రమబద్ధీకరణ, పంచాయతీలలో పారిశుధ్యం, ఓవర్‌హెడ్‌ట్యాంక్, ఇతర అవసరాలకు కనీసం ముగ్గురి నుండి జనాభా ప్రాతిపదికన సిబ్బందిని నియామకం.
- గ్రామపంచాయతీల అవసరాలకు అనుగుణంగా గ్రామప్రణాళికలు, పట్టణ అవసరాలకు అనుగుణంగాపట్టణ ప్రణాళిక రూపకల్పన, చట్టబద్ధత కల్పించుట. వాటి అమలుకు నేరుగా బడ్జెట్ నుండి నిధుల కేటాయింపు.
- మున్సిపాలిటీలలో సమగ్ర భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీవరేజ్ ప్లాంట్లు, డంప్‌యార్డులు ఏర్పాటు.
- గ్రామాలు, పట్టణాలలో ఆయా మత విశ్వాసాలకు అనుగుణంగా శ్మశానవాటికలకు స్థలాల కేటాయింపు.
- హైదరాబాదులోనున్న దాదాపు 1400 మురికివాడలతోబాటు అన్ని జిల్లాల్లోనున్న మురికివాడలలో మౌలిక సౌకర్యాల కల్పన.
- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బలోపేతం చేసి, దానిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం.

పెన్షన్-హెల్త్‌కార్డులు-ప్రజాసంక్షేమం- పెన్షన్ అధ్యయన కమిటీ.

- ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇచ్చే తరహాలో సామాజిక, ఉత్పాదక రంగంలో కీలక పాత్ర వహిస్తున్న, సమాజ నిర్మాణంలో తమ శ్రమశక్తి ద్వారా భాగస్వాములవుతున్న రైతులు, వ్యవయసాయ కార్మికులు, గీత, చేనేత వంటి ఏతి వృత్తి దారులు, హమాలీ, భవన నిరామణ కార్మికుల్లాంటిఅసంఘటిత కార్మికులకు, కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా వారి పనిని, ఆ క్రమంలో వినియోగించే శ్రమను వారి పాత్రను అధ్యయనం చేసి 58 సంవత్సరాలకు పెన్షన్ ఇచ్చే అంశంపై అధ్యయనానికి పెన్షన్ అధ్యయన కమిషన్ ఏర్పాటు.
- వికలాంగులు, వివిధ వృత్తుల వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, తదితరులకు ఇచ్చే పెన్షన్‌ను

రెండింతలు చేయడం.

- బీడీకార్మికుల పెన్షన్ రూ.2 వేలకు పెంపు.
- అర్హులైన వృద్ధ కళాకారులు, నాయి బ్రహ్మణులతో సహా అందరికి పెన్షన్. హెల్త్‌కార్డులు
- మాజీ సర్పంచ్‌లు, యంపిటిసి, జడ్‌పిటిసి, కార్పోరేటర్లు, కౌన్సిలర్ల అందరికీ హెల్త్‌కార్డులు

**ధార్మికరంగం**

- అన్ని మతాల ప్రార్థనా స్థలాలను అభివృద్ధి పరుచుట.
- ఆయా మత సంస్థల ఆస్తులు, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడుట.
- అన్ని మత సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు సరైన జీతభత్యలు, పెన్షన్లు, విద్యా, వైద్య సౌకర్యాలు, రక్షణ కల్పించటం.
- సర్వమత సామరస్యాన్ని కాపాడుట.

**క్రీడారంగం**

- క్రీడాకారులకు 80 శాతం రిజర్వేషన్
- జిల్లా కేంద్రాలలో స్పోర్ట్స్ అకాడమి ఏర్పాటు.
- క్రీడాకారులకు ఆర్థిక తోడ్పాటు, శిక్షణ.
- గ్రామీణక్రీడల అభివృద్ధి
- మహిళా క్రీడాకారిణిలకు ప్రత్యేక తోడ్పాటు.

**పర్యాటక రంగం**

- రాష్ట్రంలోని అన్ని పర్యాటక స్థలాల అభివృద్ధి.
- పర్యాటకరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయుట.
- రాష్ట్రంలోని ప్రాచీన, చారిత్రక కట్టడాలను పరిరక్షించుట.
- అన్ని జిల్లాలలో ఒక ప్రధాన పర్యాటక కేంద్రం అభివృద్ధి.
- పర్యాటక కార్పోరేషన్‌కు ట్యాక్స్ మినహాయింపు.

**చట్టబద్ధ పాలన-పౌరహక్కులు- అవినీతి నిర్మూలన.**

- మానవహక్కుల కమిషన్ ఇచ్చిన తీర్పులను అమలుకు పటిష్ట చర్యలు.
- పటిష్టమైన లోకాయుక్త ఏర్పాటు
- సమగ్ర సేవా హక్కుల చట్టం ఏర్పాటు
- బాలకార్మికుల చట్టాన్ని పటిష్టంగా ఏర్పాటు
- అవినీతి, కుంభకోణాలు, మాఫియాపై కఠిన చర్యలు.
- భూకబ్జాదారులు, సహజవనరుల దోపిడి మాఫియా, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం.
- నేరెళ్ళ ఘటనలో గాయపడిన దళితులు, బాధితులకు పరిహారం. ఉపాధి కల్పన. నేరెళ్ళ ఘటనలో బాధ్యులకు కఠిన శిక్ష.
- మియాపూర్ భూకుంభకోణాలలోని దోషులను అరెస్టు, విచారణకు చర్యలు.

- నయీంకేసుపై సమగ్ర విచారణ, నయీండైరీలోని బడా నేతలపై కఠిన చర్యలు. బాధితులకు భూములు తిరిగి ఇచ్చేలా చర్యలు.
- డ్రగ్ మాఫియాకు సంబంధించి మూలాలను వెలికితీత. నేరస్థులకు కఠిన శిక్ష.
- ప్రాజెక్టులలో జరిగిన అవినీతిని వెలికితీయుట.
- హోంగార్డులకు సమగ్రమైన చట్టం రూపకల్పన.
- పోలీసుల వ్యవస్థ, ప్రజలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పుట.
- రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపై సమగ్రవిచారణ, దోషులకు శిక్షా, బాధితులకు సహాయం.

**మౌలిక సదుపాయాలు.**

- హైదరాబాద్ మెట్రో రైల్ చార్జీలను సగానికి తగ్గింపు. పాతబస్తీ వరకు విస్తరణ.
- విద్యుత్ బిల్లులలో టెలిస్కోపిగ్ విధానాన్ని రద్దు చేయుట.
- ప్రతీ గ్రామానిక పక్కారోడ్లు, రక్షిత మంచినీరు, బస్‌సౌకర్యం కల్పించుట.
- హైవేల ప్రమాదనివారణకు చర్యలు.
- టోల్‌గేట్ల వద్ద ఉచిత వైద్య సదుపాయం.
- ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటిస్థలం లేదా ఇంటి నిర్మాణం.
- కేరళ తరహాలో సబ్సిడీ ధరపై 26 రకాల వస్తువుల పంపిణీ.
- ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పటిష్టీకరణ.
- మనీ సూపర్ మార్కెట్లుగా రేషన్ షాపులను తీర్చిదిద్దుట.

**పర్యావరణం, సహజవనరుల రక్షణ.**

- అడవులు, నదీ పరివాహక ప్రాంతాల రక్షణ.
- అక్రమమైనింగ్‌కు చరమగీతం.
- ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌పై సమగ్ర అధ్యయనం
- ప్లాస్టిక్ మరియు తదితర పర్యావరణ హానికర వస్తువుల వాడకాన్ని అరికట్టడం.
- అడవులు పెంచి పర్యావరణం మరియు వన్యప్రాణులను రక్షించటం.
- రాష్ట్రంలో అడుగంటిన భూగర్భజలాలను పెంచేవిధంగా చర్యలు చేపట్టడం.

**అబ్కారీ విధానం**

- మద్యపాన నియంత్రణకు కఠిన చర్యలు.
- వైన్ షాపులు, బార్ల పనివేళలు కుదింపు.
- బెల్ట్ షాపుల ఎత్తివేత.
- విద్యాసంస్థలు, బస్‌స్టాపులు, ప్రార్థన స్థలాలు, నాలుగు రోడ్ల కూడలిలు, హైవేలు, తదితర ప్రాంతాలలో వైన్‌షాపులు ఎత్తివేత.